www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

Simultaneously published from Asifabad & Hyderabad.

సంపుటి : 1 | మంగళవారం | పేజీలు: 5

ఎడిటర్ జాధవ్ రోహిదాస్ | సంచిక:243 | 11-02- 2025 | వెల: రూ.3.00






## విలేకర్లు కావలెను

జననినాదం

ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక

సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్ 9550100197 / 9490111460




## విమర్శకులకు శతకంతో సమాధానం

**మరోమారు దూకుడు ప్రదర్శించి రోహిత్**
**చాలాకాలం తరవాత ఆకట్టుకున్న కెప్టెన్**

కటక్,ఫిబ్రవరి10 : ఆడు మగా డ్రా బుజ్జీ..అన్న ఓ సినిమా డైలాగ్ ఇప్పుడు కెప్టెన్ రోహిత్ శర్మకు సరిగా సరిపోతోతుంది. విమర్శకు లకు తన శతకంతో గట్టిగా సమాధానం చెప్పాడు. ఇటీవలి కాలంలో పేలవమైన ఫామ్‌లో ఉన్న రోహిత్ కటక్ వన్డేలో వీరవిహారం చేశాడు. మునుపటి రోహిత్ అని నిరూపించు కున్నాడు. భారీ స్కోరు కళ్లముందున్నా... అలవోకగా ఆడుతూ సాగాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భారత్ ... కొనసాగుతోంది.

2వ పేజీలో...




2వ పేజీలో...

# రేవంత్, కేసీఆర్ దంగల్..!

**-పోటాపోటీ బహిరంగసభలకు ప్లాన్.!**
**-రాజకీయ వేడి స్థానిక సంస్థల ఎన్నికల నుండే స్టార్ట్**

హైదరాబాద్ ఫిబ్రవరి 10 , (ప్రజాక్రాంతి): గజ్వేల్‌లో పోటాపోటీ బహిరంగసభలకు రేవంత్, కేసీఆర్ రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభ పెట్టుకుందాం అని కేసీఆర్ ఇటీవల తన ను కలిసిన పార్టీ నేతలకు చెప్పారు. ఆ బహిరంగసభ గజ్వేల్‌లోనే అని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.



## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

2వ పేజీలో...


**సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్**
**మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 : భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరో మారు వాయిదా పడింది.

## సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

**ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు**

హైదరాబాద్,ఫిబ్రవరి10 :తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిర మ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్దిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరించనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు.



2వ పేజీలో...

## కుంభమేళాలా భారీగా భక్తుల తాకిడి

**కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు**
**ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్ మూసివేత**

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి10 : కుంభమేళాలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. కోట్లమంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కు పోటెత్తుతుండడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతమైన ట్రాఫిక్ వల్ల స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాకు వెళ్లే వారి సంఖ్య భారీగా పెరిగింది. జనసమూహం ఎంతగా ఉందంటే నగరమంతా ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రయాగ్‌రాజ్‌లోని సంగం రైల్వే స్టేషన్ కూడా భారీ జనసమూహం కారణంగా మూసివేసినట్లు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి ప్రకటన వెలువడింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా సందర్భంగా 8 స్టేషన్లలో రైల్వే పనులు క్రమపద్ధతిలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. దీనికోసం రాష్ట్ర పరిపాలన, న్యాయమైన పరిపాలనతో సహకారం, సమన్వయంతో పని జరుగుతోంది. ఆదివారం ప్రయాగ్‌రాజ్ జంక్షన్ నుండి 330 రైళ్లు బయలుదేరాయని ఆయన చెప్పారు. ఎక్కడా సమస్య లేదు.

## ఉత్తరాది రాష్ట్రాలకంటే అభివృద్ధి చెందటం తప్పా

**ప్రదాని ఒకే ఎన్నిక వెనుక ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ దాని సారాంశం**
**రాష్ట్రాల హక్కులు లాక్కునేందుకు కేంద్రం యత్నం**
**దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి**
**మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం**





2వ పేజీలో...

## స్థానిక సంస్థల ఎన్నికలపై కేసీఆర్ దృష్టి

హైదరాబాద్: తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది సీఎం రేవంత్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణ పైన ఫోకస్ చేసారు. అటు ఎన్నికల సంఘం ఈ ఎన్నికల పై కసరత్తు చేస్తోంది. ఇటు ఇదే సమయంలో కేసీఆర్ అలర్ట్ అయ్యారు. రాజకీయంగా తిరిగి యాక్టివ్ కావాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ బహిరంగ సభల ద్వారా తిరిగి ప్రజా క్షేత్రంలోకి వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా రెండు సభలకు నిర్ణయించారు. రేవంత్ ప్రభుత్వం లక్ష్యంగా కేసీఆర్ సమరానికి సిద్ధం అవుతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కేసీఆర్ కేవలం పార్లమెంట్ ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వచ్చారు.



## కాంగ్రెస్ లో ఏం జరుగుతోంది..

2వ పేజీలో...

హైదరాబాద్, ఫిబ్రవరి 10: తెలంగాణ ఇచ్చిన పార్టీగా పదేళ్ల తర్వాత రాకరాక అధికారం వచ్చింది. మరి దాన్ని నిలుపుకోవాలంటే ఏం చేయాలి.. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలన్నారు. మరి కాంగ్రెస్ వచ్చింది.. కానీ పార్టీలో ఏం జరుగుతోంది? ఏడాదికే జనంలో పలచన అయిపోయేంతగా లుకలుకలు బయటపడాలా? బలహీనంగా ఉన్నా.. బలంగా ఉన్నామనే చెప్పుకోవాలి.. లోపాలుంటే అంతర్గతంగా సరిదిద్దుకోవాలి.. కానీ బహిరంగ విమర్శలు దేనికి? అందరికీ నచ్చే.. అందరూ మెచ్చే నిర్ణయాలే కదా ఇప్పుడు జరుగుతున్నాయి. అంతిమంగా ప్రజలకు మేలు జరిగేవే చేస్తున్నారు కదా..

# కాంగ్రెస్ లో ఏం జరుగుతోంది..

మొదటిపేజీ తరువాయి...

ఒక్క లైన్ పై ఉండాల్సిన పరిస్థితుల్లో లైన్ దాటితే ఏమవుతుంది అనుకోవచ్చు. కానీ జరిగేది జరుగుతుంది. అందుకే అందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకు నిర్వహించిన సీఎల్పీ సమావేశం చాలా ప్రశ్నలకు సమాధానమిచ్చింది. ప్రజాప్రతినిధుల మధ్య సఖ్యత పెరిగేలా వాతావరణం కల్పించింది.రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా సలహాలు, సూచనలు ఇస్తే తప్పకుండా తీసుకోవాలి. ఎదుటివారు చెప్పేది సీఎం సావధానంగా వింటున్నారు. అందరికీ అందుబాటులో ఉన్నారు. ఎవరు వచ్చినా కాదనకుండా కలుస్తున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదు కదా. తమ నియోజకవర్గానికి ఇది కావాలి అని వెళ్తే కాదనకుండా చేస్తున్న పరిస్థితి చూడడం లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ లో సిచ్యువేషన్ ఎలా ఉందంటే చాలా మంది రిలాక్స్ మోడ్ లో కనిపిస్తున్నారు. అందుకే లేటెస్ట్ గా పెట్టిన సీఎల్పీ మీటింగ్ ఒక అలర్ట్ అయితే ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21 వేల కోట్ల రుణమాఫీ చేసినా.. 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినా దాన్ని అందిపుచ్చుకోవడం లేదన్న చర్చ అయితే నడుస్తోంది. పైరవీలు, పరేషాన్లు ఎందుకన్న టాక్ కూడా నడుస్తోంది.జనంలో ఉండకుండా.. చేసింది గొప్పగా ప్రచారం చేసుకోకుండా తిప్పలెందుకన్న టాక్ కూడా వచ్చింది. పార్టీ లీడర్ షిప్ లైన్ లో పని చేయాల్సిన బాధ్యత లేదా? పార్టీ ఫస్ట్ పర్సన్ సెకండ్ అని పీసీసీ చీఫ్ ఎందుకు అనాల్సి వస్తోందన్నది హస్తం పార్టీలో ఇప్పుడు అందరూ ఆలోచించుకోవాల్సిన టైమ్. నాకేమిస్తారు.. నాకేం కావాలి.. బదులు పార్టీకి ఏం కావాలి.. జనంలో ఇంకా బలం పెంచుకోవడం ఎలా అన్న యాంగిల్ లో ఆలోచిస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్న చిన్న లాజిక్ మిస్ అయితే ఎలా? అందుకే ఇంట్రాస్పెక్షన్ చేసుకోవాల్సిన టైం వచ్చేసిందన్నది ఇప్పుడు వస్తున్న మాట. సమస్య ఉంది.. పరిష్కారం కావాలి.. అంత మాత్రానికే సీక్రెట్ మీటింగ్స్ డిన్నర్ మీటింగ్స్ ఎందుకన్నది పార్టీ మాట.తెలివితో పాటు నిజాయితీ, నమ్మకం కూడా ముఖ్యమే.. లోపల ఒకలా.. బయట ఒకలా ఉంటే కుదురుతుందా? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ వైపు ఎడ్జ్ పెరిగినా.. రేవంత్ రెడ్డి దూకుడుతో అంతా కాంగ్రెస్ వైపు టర్న్ అయింది. అప్పుడున్న టీమ్ వర్క్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కంటిన్యూ అయితే ఇంకా బలం పుంజుకుంటారని తెలియదా..? ఇది పోటీ యుగం. కళ్లు మూసి తెరిచేలోపు చాలా జరిగిపోతుంటాయి. సహజంగానే అధికారంలో ఉన్న వారిపై అన్ని వైపుల నుంచి ఫోకస్ ఉంటుంది. విమర్శలు వచ్చి పడుతూనే ఉంటాయి. వాటిని ఎదుర్కోకుండా.. విమర్శలు పెరిగేలా వాతావరణం సృష్టిస్తే నష్టం జరిగేదెవరికన్నది చర్చకు పెట్టిన మ్యాటర్.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తూనే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ఫోకస్ పెట్టింది. మహిళలకు ఫ్రీ బస్సు వచ్చింది. 200 యూనిట్ల దాకా ఫ్రీ కరెంట్ వస్తోంది. 500 రూపాయలకే సిలిండర్లు ఇస్తున్నారు. తాలు తప్ప తేమ ఇలా కొర్రీలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి రైతుల అకౌంట్లలో వేశారు. గత పదేళ్లతో పోలిస్తే వచ్చిన మార్పు ఇది కాదా.. రోజుల తరబడి కల్లాల్లో ధాన్యం అమ్మేందుకు ఎదురు చూసిన ఇదే రైతులు త్వరత్వరగా ఇప్పుడు అమ్మేయలేదా.. అంతెందుకు సన్నాలు పండించిన వాళ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా?25 లక్షల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది వాస్తవం కాదా? అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు ఇవ్వడం, ఏడాది తిరగక ముందే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇవే కాదు.. గత పదేళ్లు తొక్కిపెట్టిన రేషన్ కార్డులకు మోక్షం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. రైతు భరోసా ఎకరానికి 6 వేలు వరుసగా అందుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం షురువైంది. ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెరిగింది. ఇంత జరుగుతున్నా.. ఇంత చేసినా చెప్పుకోవడంలో వెనుకబడుతున్నది ఎవరు? ఈ పథకాలన్నీ అర్హులకు ఇప్పించుకోవడం ఎమ్మెల్యేల బాధ్యత కాదా? అక్రమార్కులు చెరబట్టిన చెరువులకు హైడ్రాతో విముక్తి కల్పిస్తున్నారు. జనంతో పాటు పర్యావరణం కూడా ముఖ్యమే కదా. మంచిని జనం ఆహ్వానిస్తారు. దాన్నే చెప్పుకోవడం ముఖ్యం.ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి పంపడం, అలాగే కులగణన చేసి బీసీలకు మేలు చేయాలన్న ఆలోచనతో దాన్ని పట్టాలెక్కించడాన్ని ఆహ్వానించాల్సిన బాధ్యత కాంగ్రెస్ సభ్యులదే. మరి జనానికి వాటిని వివరించడం కష్టమవుతోందా.. ఓవైపు లక్ష మంది ఎన్యుమరేటర్లను పెట్టి.. వారిలో ఒక్కొక్కరికి 150 ఇండ్లు ఇచ్చి



60 రోజుల్లో పకడ్బందీగా సర్వే చేయిస్తే దాన్ని రాంగ్ డైవర్షన్ లో తీసుకెళ్లడం కరెక్టేనా? అసలు ఇన్నాళ్లు బీసీలకు మేలు జరగాలన్న ఆలోచనే జరగలేదు. కనీసం ఇప్పుడైనా ఓ ముందడుగు పడిందని గుర్తించలేకపోతున్నారెందుకు? అది కూడా లేకపోతే ఏదీ రాదు అన్నది గ్రహించలేకపోతున్నారా.. విపక్షాల లైన్ లో కాంగ్రెస్ చేసిన గొప్పపనిని తక్కువ చేసి చూపించుకుంటే నష్టపోయేది ఎవరు? ఆలోచించుకోవాలి. మరో ముఖ్యమైన సమస్య. మంత్రులు, ఎమ్మెల్యేలకు గ్యాప్ ఎందుకు వస్తోంది.. ఎమ్మెల్యేలు కార్యకర్తలకు మధ్య గ్యాప్ ఇలాగే ఉంటే కష్టం కాదా.. అన్నది ఇంకో పాయింట్. ఇదే విషయంపై మున్షి ఘాటుగా వార్నింగ్ ఇచ్చారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. విపక్షంలో ఉన్నప్పుడే కార్యకర్తలను గుర్తు పెట్టుకోవడం కాదు.. అధికారంలో ఉన్నప్పుడు కూడా వారి సాదకబాధకాలు వినాలన్న పాయింట్ తెరపైకి వస్తోంది. ఇవన్నీ వదిలేసి పైరవీలు, పదవులు అంటూ తిరిగితే ఐదేళ్ల తర్వాత ఏం జరుగుతుందో గ్రహించలేరా? అన్నది సమీక్షించుకోవాల్సిన టైమ్ వచ్చేసింది.గ్రామీణ రోడ్లన్నీ బాగు చేస్తున్నారు. ఆపకుండా నిధులు ఇస్తున్నారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దగ్గరుండి నియోజకవర్గం బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తోంది నాయకత్వం. గతంలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే ప్రయారిటీ ఇచ్చి మిగితా ప్రాజెక్టులను అడ్డంగా బుక్ చేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక అన్ని ప్రాంతాలకూ బెనిఫిట్ జరగాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రయారిటీ ఇస్తున్నారు. ఇవన్నీ చెప్పుకోకపోతే ఎలా.. దగ్గరుండి చూసుకోకపోతే ఎలా.. అన్నది చర్చకు వస్తోంది.

## గజ్వేల్‌లో రేవంత్, కేసీఆర్ దంగల్..!

మొదటిపేజీ తరువాయి...

ఇంకా తేదీ ఖరారు చేయలేదు. కాంగ్రెస్ కూడా గజ్వేల్ లోనే బహి రంగ సభకు ప్లాన్ చేస్తోంది. కులగణనను సక్సెస్ చేసినందుకు ఈ సభను నిర్వహించాలని అనుకుంటున్నారు. దీంతో గజ్వేల్ వేదికగా రెండుపార్టీలురాజకీయంగాయుద్ధానికిదిగడంఖాయంగా కనిపిస్తోంది. **రేవంత్ రెడ్డి సీఎంగా యాక్టివ్ గా ఉండగా.. :** కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇప్పటికి పదిహేను నెలలే రేయింది రేవంత్ అధికారంలోకి వచ్చి. అందుకే కొంత సమయం ఇద్దామని కేసీఆర్ సైలెంట్ గా ఉన్నారు.. ఇప్పుడు స్థానిక ఎన్నికలు కూడా రావడంతో ఇక రంగంలోకి దిగాల్సిన సమయం వచ్చిందని భావిస్తున్నారు. అంటే ఇరువురు ఇక తమ దంగల్ ను గజ్వేల్ నుంచి ప్రారంభిస్తారు. ఇక తెలంగాణ రాజకీయం ఈ స్థానిక ఎన్నికల నుంచే వేడి మీద సాగనుంది. **పార్టీని యాక్టివ్ చేయడానికే కేసీఆర్ ప్లాన్.! :** స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండటంతో పార్టీని యాక్టివ్ చేయడానికి కేసీఆర్ బహిరంగసభకు ప్లాన్ చేశారు. ఇటీవల తనను కలిసిన క్యాడర్ కు అదే చెప్పారు. కేటీఆర్, కవిత, హరీష్‌రావు ప్రజల్లో ఉన్నా కేసీఆర్ తెరపైకి వస్తే వచ్చే ఊపు వేరు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రంగంలోకి దిగాల్సిన సమయం వచ్చిందని కేసీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దాదాపు 5 లక్షల మందితో బహిరంగ సభకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. కేసీఆర్-హరీష్‌రావు నియోజకవర్గాలు పక్కపక్కనే ఉండడంతో జనాన్ని భారీగా సమీకరించవచ్చని భావిస్తోంది. ఈ సభ సక్సెస్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయన్నది కారు పార్టీ కీలక నేతల అంచనా.

## ఉత్తరాది రాష్ట్రాకంటే అభివృద్ధి చెందటం తప్పా

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్,ఫిబ్రవరి10 : ఉత్తరాది రాష్ట్రాలకంటే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయనా కేంద్రం నిధులు విడుదల చేయడం లేదా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశం.. ఒకే ఎన్నిక నిజానికి ఒకే వ్యక్తి..ఒకే పార్టీ అనే విధానమని..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రహస్య అజెండా అదే అని రేవంత్ రెడ్డి అన్నారు. నియోజక వర్గాల పునర్విభజన మరో అంశమని, కుటుంబ నియంత్రణ విధానంతో పాటు ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాది ని శిక్షిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. మలయాళీ దినపత్రిక మాతృభూమి కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం ప్రసంగించారు. రాజ్యాంగం ప్రసాదించిన గ్యారంటీలను, మన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని సిఎం ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ అ నేది నినాదం మాత్రమే కాదని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం లాకోవాలని చూస్తోందని, అందుకు ప్రధాన ఉదాహరణ యుజిసిలో సంస్కరణల పేరిట విసిల నియామకాన్ని సిఎం గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఒక్కతాటిపైకి రాకుంటే ఇప్పుడున్న పార్లమెంట్ స్థానాలు కూడా జనాభా దామాషా ప్రకారం తగ్గే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు లాంటిదని అన్నారు. తెలంగాణను భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తుమంగా నిలపాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్.. విజన్ -2050, దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పనిచేయాలనే దానిపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, 60 ఏళ్ల కలను నెరవేర్చినందున తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం చేసింది ఏమీ లేదని, ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప వాటిని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ జీడీపీ సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ఒక ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామని వివరించారు. తెలంగాణను హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించామని, 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల ప్రజలు నివసిస్తున్నారన్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్ వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉందని, చార్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి అని చెప్పారు. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్స్‌తో 100 శాతం నెట్ జీరోగా మార్పు చేయనున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు తాము పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, దేశంలోని ముంబాయి, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని ముఖ్య నగరాలైన న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలనుకుంటున్నామన్నారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని, ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండనుందని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గత యాభై ఏళ్లుగా కాలుష్యం కోరల్లో చిక్కి మూసీ కనుమరుగయ్యే స్థితికి చేరిందని, తమ ప్రభుత్వం మూసీకి పూర్వ వైభవం తీసుకురావాలనుకుంటోందన్నారు. గోదావరి నీటిని మూసీలో కలపడం ద్వారా త్రివేణి సంగమంగా మార్చనున్నామని, అక్కడే 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నామన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో తీర ప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఈ నేపథ్యంలో తాము డ్రై పోర్ట్ నిర్మించనున్నామని, దానిని ఆంధ్రప్రదేశ్‌లోని సీపోర్ట్ (సముద్ర రేవు)కు ప్రత్యేక రైలు, రోడ్డు మార్గం ద్వారా కలుపుతామని వివరించారు. హైదరాబాద్ వృద్ధి చెందితేనే తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుందని, అభివృద్ధి మొదట నగరాలతోనే మొదలవుతుందనేది తన భావన అని, హైదరాబాద్ రైజింగ్ కావాలంటే అది వేగవంతమైన, పరిశుభ్రమైన, సుక్షితమైన అవకాశాలు కల్పించే నగరంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తాము రీజనల్ రింగు రోడ్డును, రైల్వే లైను నిర్మించబోతున్నామని, ఈ రెండింటిని రేడియల్ రోడ్ల ద్వారా కలపనున్నట్లు వివరించారు.

## సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

మొదటిపేజీ తరువాయి...

ఇప్పటికే లబ్ది దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ లబ్దిదారుల కోసం తమ స్థలంలో లబ్దిదారుడు ముగ్గు పోసుకొని సిద్దమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్దిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయ నుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని నిర్ణయిం చగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు. నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయిం చింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణయించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియోజకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.

## విమర్శకులకు శతకంతో సమాధానం

మొదటిపేజీ తరువాయి...

వరుస మ్యాచ్‌లలో విఫలమవుతూ వస్తున్న టీమిండియా సారథి రోహిత్ శర్మ సెంచరీతో కదంతొక్కాడు. 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్లతో చెలరేగిన హిట్‌మ్యాన్ 119 పరుగులు చేసి భారత్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. రోహిత్‌కు తోడు మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(60) సైతం అర్ధ శతకంతో చెలరేగి భారత్‌కు శుభారంభం ఇచ్చారు. మూడ వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. మొత్తంగా రోహిత్ చాలారోజల తరవాత కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. కటక్ వండేలో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(65), జోరూట్(69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(41), జోస్ బట్లర్(34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35)రాణించగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తీ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం లక్ష ఛేదనకు దిగిన భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి విజయం సాధించింది. కెప్టెన్ రోహిత్ శర్మ శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్(44), అక్షర్ పటేల్(41 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ(5) మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. భారీ లక్ష్యఛేధనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ భారీ సిక్సర్లతో విధ్వంసం చేశాడు. పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 77 పరుగులు చేసింది. పవర్ ప్లేలోనే రోహిత్ శర్మ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. తర్వాత శుభ్‌మన్ గిల్ 45 బంతుల్లో అర్థ శతకం పూర్తి చేసుకున్నాడు. 136 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని జేమీ ఓవర్టన్ విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను క్లీన్ బౌల్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ తనదైన కవర్ డ్రైవ్‌తో బౌండరీ కొట్టాడు. కానీ అతన్ని ఆదిల్ రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు ఇది 32వ శతకం కావడం విశేషం. సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన రోహిత్ వేగంగా పరుగులు చేశాడు. లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో ఆదిల్ రషీద్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మొత్తంగా రోహిత్ శర్మ దూకుడుతో అభిమానులు కేరింతలు కొట్టారు. చాలకాలం తరవాత క్రికెట్ మజాను ఆస్వాదించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

మొదటిపేజీ తరువాయి...

ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్ట్రేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

## కుంభమేళాలా భారీగా భక్తుల తాకిడి

మొదటిపేజీ తరువాయి...

ఎవరైనా పుకార్లు వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తే, వాటిని పట్టించుకోవద్దని తెలిపారు. మహా కుంభమేళాకు ఊహించని రీతిలో భారీగా భక్తులు తరలివస్తున్నారు. కనీసం కాలు తీసి కాలు వేయలేనంతగా భక్తులు వస్తున్నారు. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలివచ్చారు. దీంతో వారణాసి, కన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఇక ఆదివారం సెలవు దినం కావడంతో ఊహించని విధంగా భక్తులు తరలి రావడంతో రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిపోయింది. ఇలా దాదాపు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భక్తులకు నరకం కనిపిస్తోంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాకుంభం ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కేసీఆర్ దృష్టి

మొదటిపేజీ తరువాయి...

విపక్ష నేత అసెంబ్లీ సమావేశానికి ఒక్క సారి మాత్రమే హాజరయ్యారు. పార్టీ నేతలతో అప్పుడప్పుడూ భేటీ అవుతున్నారు. కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితం కావటం పైన సీఎం రేవంత్ మంత్రులు పలు సందర్భాల్లో విమర్శలు చేసారు. అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేయాలని సూచించారు. ఇక, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల దిశగా చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. ఈ సమయంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.బీసీ రైతాంగం అంశాలపై: తాను మౌనంగా ఉంటూనే గంభీరంగా పరిస్థితులు గమనిస్తున్నానని తాజాగా పార్టీ నేతల భేటీలో కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజల్లో ప్రభుత్వం పైన వ్యతిరేక పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా కుల గణన గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. అటు రైతు రుణమాఫీ అమలు తో పాటుగా రైతు భరోసా అమలు చేస్తున్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. బీసీ గణన పైన ఢిల్లీ నేతలను ఆహ్వానించి భారీ సభకు ప్లాన్ చేసింది. ఈ సమయంలో కేసీఆర్ సైతం బీసీ- రైతు అంశాల పైన రెండు భారీ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందు కోసం వేదికలను ఖరారు చేసారు. ఈ సభల ద్వారా తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కేసీఆర్ డిసైడ్ అయ్యారు. ఈ మేరకు కేటీఆర్ పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చారు. కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే కొట్టేంత కోపం మీద ఉన్నారని తనదైన శైలిలో విమర్శలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ కార్యకర్తలను ఉత్తేజ పరిచే ప్రయత్నమూ చేశారు. ఆ నేపథ్యంలోనే పార్టీకి పట్టు కొమ్మలాంటి ఉత్తర తెలంగాణలో జరుగతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశాన్ని మాత్రం వదిలేస్తున్నారట.
రెండు సభ వేదికలుగా:కామారెడ్డి వేదికగా బీసీ గర్జన, గజ్వేల్ వేదికగా రైతు గర్జన నిర్వహించాలని నిర్ణయించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రత్యేకించి 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని పార్టీ నేతలు నిర్ణయించారు. రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు పైనే ప్రధానంగా ఈ సభ ద్వారా కేసీఆర్ ప్రశ్నించనున్నారు. అదే విధంగా కామారెడ్డిలో కాంగ్రెస్ గతంలో నిర్వహించిన సభ ప్రదేశంలోనే తాము భారీ సభ ఏర్పాటు చేసి బీసీలకు ఇచ్చిన హామీలు కులగణనలో చోటు చేసుకున్న లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. అటు బీజేపీ సైతం ఇదే అంశం పైన ప్రజల్లోకి వెళ్లేలా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తోంది. దీంతో తెలంగాణలో మళ్లీ రాజకీయంగా కీలక పరిణామాలు మూడు పార్టీల సమరం హోరా హోరీగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది.



# ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య ఉపకేంద్రం

**జననినాదం,సిర్పూర్(యు)01: తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉపకేంద్రం సేవలు పట్టాలెక్కడం లేదు. ప్రాథమిక వైద్య సేవలను గ్రామీణ స్థాయిలో విస్తరించడమే వీటి లక్ష్యం, తద్వారా పేద వర్గాలకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను మరింత చేరువగా అందించాలని ప్రభుత్వం భావించింది. ఇందుకోసం ఎంపిక చేసిన ఆరోగ్య ఉపకేంద్రం అన్ని విధాలుగా పటిష్టం చేసేందుకు ఉపక్రమించింది. గతేడాది పూర్తిస్థాయిలో ఆరోగ్య ఉప కేంద్రం పనులను పూర్తి చేసినప్పటికీ ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా మారింది.సిర్పూర్(యు) మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరై,నిర్మాణ పనులు సైతం పూర్తయ్యాయి.ఉప కేంద్రం వైద్య సేవలకు అందుబాటులో ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు స్పందించి, మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బందినికి భవనలు లేక పోవడంతో వ్యాక్సిన్ చేయుడానికి ఇబ్బందిగా మారుతుంది.పేద ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని పంగిడి, కోహిన్నూర్, గ్రామపంచాయతిలలో ఆరోగ్య ఉపకేంద్రంలు పనులు పూర్తి చేసి సంవత్సరాలు గడిచినప్పటికి భవనాలు ప్రారంభానికి నొచుకోవడం లేదని ప్రజలు ఆరోపించారు.ఆరోగ్య ఉపకేంద్రంచుట్టు పక్కల చేత్తచెదారంతో నిండిపోయింది. ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి చేపట్టిన ఆరోగ్య ఉపకేంద్ర భవనం**

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**జననినాదం,లక్ష్మణ్చందా10:** లక్ష్మణ్ చందా మండలకేంద్రంలో ఆదివారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎర్ర రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేటట్లు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, రమేష్, పోశెట్టీమాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్,నారాగౌడ్,బిట్లింగ్ నారాయణ,వెంకట్ రాజు రైతులు, సహకార సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

### మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు



జననినాదంమంచిర్యాల్ ప్రతినిధి 10: జిల్లాలోనిక్యాతన్పల్లి మున్సిపల్ పరిధిలో ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరనుసంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారిశ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో బెల్లంపల్లి ఎ.సి.పి.ఎ.రవికుమార్, మందమర్రి తహశిల్దార్ సతీషకుమార్, క్యాతన్పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు, మందమర్రి సి.ఐ. కె.శశిధర్ రెడ్డి,జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, ఆదివాసీ సంఘ నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులతో జాతర నిర్వహణపైసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ఈ నెల 14 నుండ 16వ తేదీవరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలోపారిశుద్ధ్యం, త్రాగునీరు, రోడ్ల మరమ్మత్తు చర్యలు నిర్వహించాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలోజాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనతో పాటు మున్సిపల్శాఖ సమన్వయంతో పార్కింగ్ నిర్వహణ చేయాలనితెలిపారు.వైద్య - ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించాలని,అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, అటవీ ప్రాంతం అయినందున యాంటీ వెనంంజక్షన్ను అందుబాటులో ఉంచాలని,సి.పి.ఆర్. బఅందం ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.శాంతి భద్రతలపరిరక్షణపై పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించాలని, ప్రముఖుల సందర్శనకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలనితెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని తెలిపారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కొరకు ప్రత్యేక శిబిరాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదంమంచిర్యాల్ ప్రతినిధి10:** దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ,శిశు, దివ్యాంగులు, వయోవఅద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఈ నెల 17వ తేదీన మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల వారికి ఈ నెల 18వ తేదీన చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్ అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల-రైతు వేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యే కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు 80 శాతం వైకల్యం, ఇతర సహాయ ఉపకరణాలకు 40 శాతంఆపైన తప్పనిసరిగా ఉండాలని, యు.డి.ఐ.డి. కార్డు కార్డు నమోదు రశీదు నకలు ప్రతి, సదరం వైద్య ధఅవపత్రము జిల్లా మెడికల్ బోర్డు అప్పిలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధృవీకరణ పత్రము నకలు ప్రతి, ఆధార్ కార్డు, కార్డు నకలు ప్రతి, సంబంధిత తహశిల్దార్చే పొందిన ఆదాయ ధఅవపత్రము (గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల 50 వేల రూపాయలకు మించి ఉండరాదు), దరఖాస్తుదారుని వయస్సు 16 సంవ ల కంటే తక్కువ ఉండరాదు, ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫొటోలు జత చేయాలని తెలిపారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంపుకు హాజరయ్యే వారు తప్పనిసరిగా సదరం ధఅవపత్రంతో పాటు యు.డి.ఐ.డి. కార్డు ఉండాలని, లేని వారుఆన్లైన్లో %https://www.swavlambancard.gov.in%/ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసిన రశీదు తీసుకొని రావాలని తెలిపారు. గత 3 సం॥ల కాలంలో శాఖ ద్వారా ఏ రకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగదని తెలిపారు. ఇతర వివరాలకు 6300556075, 8688531109 నంబర్లలో సంప్రదించవచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈనెల 22నశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

### 286వ జయంతి ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా బాధావత్ శివప్రసాద్



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి10: ఈనెల 22న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాల నూతన కమిటీని సోమవారం ఆసిఫాబాద్ జిల్లా ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎన్నుకున్నారు. శ్రీ సంత్ సద్గురు సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షునిగా బాధావత్ శివప్రసాద్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా జరుపల తిరుపతి,గౌరవ అధ్యక్షులుగా రాథోడ్ శంకర్ నాయక్,గుగ్లోత్ రవి నాయక్, రాథోడ్ శంకర్ నాయక్ లను ఆసిఫాబాద్ జిల్లా బంజారా నాయకులు, జాతి పెద్దలు, మేధావులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్బంగా ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు శివా ప్రసాద్ నాయక్ మాట్లడుతూ జయంతి వేడుక బాధ్యత అధ్యక్ష కార్యదర్శులకే వదిలివేయకుండ జయంతి ఉత్సవ బాధ్యత ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ప్రతి మండల వాసికి అవకాశం లభించిందని, ప్రతి ఒక లంబాడా సభ్యుడై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత తమ అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లావుడ్యా దుప్పా నాయక్, గుగ్లోత్ రవి నాయక్, రాథోడ్ శంకర్ నాయక్, బాధావత్ ఇందులాల్ నాయక్, బాధవత్ గోపాల్ నాయక్, రాథోడ్ రవీందర్ నాయక్, జర్పుల తిరుపతి, ఇస్లావత్ అంబారావ్, బానోత్ గోపాల్ నాయక్, రాథోడ్ రూపులాల్ నాయక్, అజ్మీరా బలరాం నాయక్, రాథోడ్ సేసేరావ్, అజ్మీరా తిరుపతి నాయక్, అజ్మీరా ఆత్మరాం నాయక్, బానోత్ మంగత్య, జాటోత్ వస్రం కారోబారి, లారా మోహన్, తిరుపతి, రాథోడ్ గులాబ్ సింగ్, లావద్యా పల్లాస్, బానోత్ అరవింద్ జాదవ్, అర్జున్, జాదవ్ గణపత్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించండి

### -మంత్రి శ్రీధర్ బాబును కోరిన గోటికార్ కిషన్ జీ



మంథని ప్రతినిధి, ఫిబ్రవరి 10: మంథని పట్టణంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ సోమవారం ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు వినతిపత్రం సమర్పించారు. బీసి కమ్యూనిటి హాల్ నిర్మాణమునకు మంథని మున్సిపల్ పరిదిలో 5 గుంటల స్థలము ఇచ్చుటకు మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసినారని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు గోటికార్ కిషన్ జీ గుర్తు చేశారు. గతంలో శాసనసభ్యుల నిధులనుండి మీరు 5 లక్షల రూపాయలు బీసీ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి కేటాయించారని, ప్రస్తుతం ఇంకను కొన్ని నిధులు మంజూరు చేసినచో నిర్మాణము చేపట్టడం జరుగుతుందని మంత్రికి తెలియజేశారు. నిధుల మంజూరు పట్ల మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు

## పదవతరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**జననినాదంమంచిర్యాల్ ప్రతినిధి10:** పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఎ.పురుషోత్తం నాయక్ తో కలిసి బి.సి. సంక్షేమ వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న సంక్షేమాధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠ్యాంశాల సిలబస్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు గల ఆహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, ఎ.ఓ. తిరుమల, సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టరేట్లో ఉద్రిక్తత

### ఎమ్మెల్సీ నామినేషన్ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ నినాదాలు

### జనంలో మధ్యలో ఇరుక్కున్న మంత్రి వాహనం

### నడిచి వెళ్లిన ఉత్తమకుమార్ రెడ్డి

**జననినాదం,కరీంనగర్ జిల్లా ప్రతినిధి10:** ఎమ్మెల్సీ నామినేషన్ల చివరిరోజు కరీంనగర్ కలెక్టరేట్ వద్దఘర్షణ వాతా వరణం నెలకొన్నది. ఎంట్రీ గేట్లోకి రాగానే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేయడంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమారెడ్డి వాహనం లోనసమూహంలోనే ఇరుక్కోవడంతో ఆయన వాహనం దిగి నామినేషన్ కేంద్రానికి నడిచి వెళ్లారు. అప్ర మత్తమైన పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుంచి తరిమేయడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థిని బరిలో దింపకపోయినప్పటికీ పార్టీ నేత రవీంద్ర సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.



## విజయవంతంగా ముగిసిన భీమన్న జాతర

**జననినాదం,లక్ష్మణ్చందా10:** లక్ష్మణ్ చందా మండలంలోని రాచాపూర్, వడ్యాల్ గ్రామాలలో సోమవారం రోజున విజయవంతంగాభీమన్న జాతర ముగిసింది.గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో పూజులు నిర్వహించి అగ్నిగుండం ఆడిన తర్వాత కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# ఎం.ఎల్.సి.ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి10:** శాసనమండలి పట్టబద్రుల, ఉపాధ్యాయం ఎన్నికల నిర్వహణ జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27వ తేదీన పోలింగ్ జరగనున్నందున జిల్లాలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు, ఫర్నిచర్, షామియానా, మూత్రశాలలు, క్యూ లైన్లు ఇతర అన్ని ఏర్పాట్లు చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. అనంతరం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరుపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం పాఠశాలలో 10వ తరగతి ఫలితాలు, ఈసారి ఫలితాల సాధన అంశాలపై మాట్లాడుతూ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు తరగతులు నిర్వహించి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పరీక్షలకు 40 రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రణాళికకు అనుగుణంగా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రోహిత్, ఉపాధ్యాయిు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఊరికి వెళ్దామని బస్టాండ్ కు వచ్చి బంగారం పోగొట్టుకున్న మహిళ

**జననినాదం,కాగజ్‌నగర్10:** కాగజ్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్లో బస్ ఎక్కుతున్న ఓ మహిళ హ్యాండ్ బ్యాగ్ నుంచి దుండగులు బంగారం చోరీ చేసిన సంఘటన కలకలం రేపింది. బాధితురాలు తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయగా, మంచిర్యాల బస్సు ఎక్కే సమయంలో చోరీ జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందింది. దుండగులు నగదుతో పాటు బంగారాన్ని అపహరించి, కొంతదూరం వెళ్లినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రద్దీ సమయంలో విలువైన వస్తువుల్ని జాగ్రత్తగా దాచుకోవాలని పోలీసు అధికారులు సూచించారు.



# ఎన్నికల పకడ్బంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి10: శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్ ఎల్ సి ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షించాలని, ప్రిసైడింగ్ అధికారి డైరీ పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టెండర్ ఓట్ చాలెంజ్ ఓటులో ప్రతి కవర్ పై అవగాహన పెంచుకోవాలని, అదనపు పోలింగ్ అధికారి, పోలింగ్ క్లర్కులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని, ఉపయోగించిన బ్యాలెట్ పేపర్లు, ఉపయోగించని బ్యాలెట్ పేపర్ల వివరాలు నమోదు చేయాలని, వ్యాలెట్ పేపర్లు వరుస సంఖ్యలో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్నికలు పూర్తిగా బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయని, బ్యాలెట్ బాక్సులపై ఏజెంట్ల సమక్షంలో సీలువేయాలని, ప్రిసైడింగ్ అధికారి ప్రతి సమాచారాన్ని డైరీలో నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందితోపాటు సూక్ష్మ పరిశీలకులు కూడా విధులు నిర్వహిస్తున్నారని, జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలింగ్ నిర్వహించే సిబ్బంది ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, వారంలోగా ఇంకోసారి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, తహసీల్దారులు రామ్ మోహన్, రోహిత్, ప్రిసైడింగ్ అధికారులు, అదనపు డిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అభ్యర్థి



- కాంగ్రెస్ పార్టీ కూడా దాడి చేసింది
- ఎమ్మెల్సీ స్వాతంత్ర అభ్యర్థి దేవతి శ్రీనివాస్

**జననినాదం,కరీంనగర్ జిల్లా ప్రతినిధి 10:** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిజాబామాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ పై స్వతంత్ర అభ్యర్థి కరీంనగర్ ఎన్నికల అధికారి పమేలా సత్పతికి ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ వివరాలను స్వతంత్ర అభ్యర్థి దేవతి శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. తాను ఈ నెల 6న కరీంనగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశానని, ఇందులో తన ఓటరు నమోదుకు సంబంధించిన కాపీ కానీ, సర్టిఫైడ్ కాపీ కానీ సమర్పించలేదుని కరీంనగర్ ఎన్నికల అధికారి కార్యాలయం తనకు మెమో జారీ చేసిందన్నారు. ఎన్నికల అధికారులు అడిగిన వివరాలు ఇవ్వాలని కోరేందుకు తాను నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ అంకిత్ ను కలిసినప్పుడు అవమానపర్చారని దేవతి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు తాను ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతికి ఫిర్యాదు చేశానని, దళితుడినైన తనను అవమానపర్చే విధంగా వ్యవహరించిన సదరు అధికారిపై చర్య తీసుకోవాలని కోరానని ఆయన తెలిపారు.

**దాడి చేశారు...**

ఎన్నికల అధికారికి తాను వివరాలు అందించేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకోగా తన కారుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేశారని దేవతి శ్రీనివాస్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి అనుచరులు తను కారును డ్యామేజ్ చేశారని, కారు అద్దాలు పగిలినట్టయితే తమపై కూడా దాడి చేసే వారని శ్రీనివాస్ ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఈ విషయంపై విచారణ చేయాలని అభ్యర్థించారు.

# వరకట్నపువేధింపులుతట్టుకోలేకపోతున్నా

- ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదు
- ఏడు నెలల గర్భవతి మౌనిక ఆవేదన



**జననినాదం,పెద్దపల్లి జిల్లా ప్రతినిధి10:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన రావుల మారుతి ప్రసాద్ అనే వ్యక్తికి ఖమ్మం జిల్లాకు చెందిన మౌనిక అనే యువతితో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండు సంవత్సరాల బాబు ఉన్నాడు. గత నెల 12న మౌనికను భర్త, మామ ఇద్దరు కలిసి మంథనిలో వారి ఇంటి నుంచి గెంటివేశారు. దీంతో మౌనిక పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసిన అనంతరం తల్లిదండ్రుల వద్దకు ఖమ్మం జిల్లాకు వెళ్లిపోయింది. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా పోలీసులు కనీసం చర్యలు తీసుకోవడం లేదని మౌనిక ఆందోళనకు దిగింది. తనకు న్యాయం జరగడం లేదని.. తనకు ఒక బాబు ఉన్నాడని.. ప్రస్తుతం మళ్లీ ఏడు నెలల గర్భవతినని ఆవేదన వ్యక్తం చేస్తూ మంథని అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించింది. మౌనిక మీడియాతో మాట్లాడుతూ తన భర్త ఏ పనిలేక ఖాళీగా తిరుగుతూ తాగి వచ్చి కట్నం కోసం వేధిస్తున్నాడని, మామ దగ్గరకి వెళ్లమని చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ ఆరోపించింది. మంథని పోలీస్ స్టేషన్లో గత నెల 12 న ఫిర్యాదు చేశానని , నెల రోజులు గడుస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది .సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మౌనికను మంథని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# పిడిఎస్ రైస్ దందా గుట్టురట్టు..!

**జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

**జననినాదం,లక్ష్మణ్ చందా10:** చక్రంలా సాగుతున్న పీడీఎస్ రైస్ గుట్టురట్టయిందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. సోమవారం భైంసా పట్టణంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఇటీవల పట్టుబడ్డ పీడీఎస్ రైస్ కి సంబంధించి వివరాలు వెల్లడించారు. తాలూకా వ్యాప్తంగా పలువురి ప్రజల వద్ద పీడీఎస్ రైస్ ని కొనుగోలు చేసిన చిన్న చిన్న వ్యాపారులు, ధర్మాబాద్ కేంద్రంగా రౌఫ్ గోదాములకు తరలిస్తున్నారని, తిరిగి అక్కడి నుండి పెద్ద మొత్తంగా టన్నుల రూపంలో రైస్ మిల్లర్లకు పీడీఎస్ రైస్ తరలిస్తున్నట్టు తెలిసిందని తెలిపారు. శుక్రవారం భైంసా పట్టణంలోని శివాజీ చౌక్ లో పీడీఎస్ లోడ్ తో వెళ్తున్న లారీ యూటర్న్ తీసుకుంటున్న కార్ కి ఢీ కొట్టడంతో లారీని సీజ్ చేయగా, అందులో పీడీఎస్ రైస్ ఉండడం గమనించి సీజ్ చేశామని, ఈ బియ్యం జిల్లాలోని ఓ రైస్ మిల్లుకు తరలి వెళ్తుందని దర్యాప్తులో తెలిసిందన్నారు. ఇప్పటికి దాదాపు 40 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేశామని పేర్కొన్నారు. మరోచోట



రైస్ మిల్ నుండి ప్యాడి వేరే చోటుకు వెళుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ ఘటనకి సంబంధించి ఇద్దరి నిందితుల పై కేసులు నమోదు చేశామని, దీని వెనక ఎంతటి వారున్న వదలబోమని అన్నారు. ఈ ఘటనను చాకచక్యంగా వ్యవహరించిన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఎఎస్పీ రాజేష్ మీనన్, టౌన్ సీఐ గోపీనాథ్, ముధోల్ సీఐ మల్లేష్, భైంసా రూరల్ సీఐ నైలు, ఎస్ఐలను అభినందించారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అవకాశమిస్తే ఏమీ చేయలేరు

**టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన కొట్లాడింది బీజేపీనే**

**ఆ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి**

జననినాదం,కరీంనగర్ జిల్లా ప్రతినిధి 10: కరీంనగర్–మెదక్–ఆదిలాబాద్–నిజా మాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకు నేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. ఆ పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి కరీంనగర్క మకాం మార్చారు. అక్కడి నుంచి ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇవాళఎస్సార్ఆర్ కాలేజీ మైదానంలో ఈ ఉదయం మార్నిం గ్ వాకర్స్ ను కలిసిన అంజిరెడ్డి.. ఎన్నికల్లో బీజేపీకి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అవకాశమిస్తే వాళ్లు ఏమి చేయలేదనే భావన వారిలో ఉందని, అందుకేపట్టభద్రులంతా బీజేపీవైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ





జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, లీడర్లు పాల్గన్నారు. అనంతరం జిల్లా కోర్టులో న్యాయవా దులను కలిశారు. ఎమ్మెల్సీగా తనకు అవకాశం ఇస్తే వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా కృషి చేయాలి

**విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన చేయాలి**

**రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి**

**జననినాదం,ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి10:** పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయ సిబ్బంది కృషి చేయాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజేంద్ర ప్రసాద్ బీఎడ్ కళాశాలలో డీఈవో యాదగిరితో



కలిసి జిల్లాలో ఎంఈవోలు. హెచ్ఎంలకు పదో తరగతి వార్షిక పరీక్షల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పాఠశాల స్థాయిలో నిర్వహించాల్సిన వివిధ రకాల కమిటీలు ఏర్పాటు చేసి వాటిని ప్రధానోపాధ్యాయులు గోడల పై ప్రదర్శించి పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ సూచికలు పూర్తి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. జిల్లాలోని నలుగురు కో ఆర్డినేటర్లు పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించాలని కోరారు. ప్రధాన ఉపాధ్యాయులు తమ పరిధిలోని ఉపాధ్యాయులు మైక్రో సామర్థ్యాలు సాధించేలా బోధిస్తున్నారా లేదా అని పరిశీలించాలి. పాఠ్య పుస్తకానికి వర్క్ బుక్ కి సమన్వయం ఉండేలా చూడాలి తప్పనిసరిగా లైబ్రరీ పీరియడ్ ఉపయోగించుకోవాలి సైన్స్ మెటీరియల్స్ ఉపయోగించుకొని బోధించేలా చూడాలి అని కోరారు. విద్యార్థుల పై ఎలాంటి ఒత్తిడి, అపోహలు లేకుండా ఏకాగ్రతతో ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ వంటి సబ్జెక్టుల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# అటవీ రక్షణపై విజిలెన్స్ పీసీసీఎఫ్ సమీక్ష

**ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యాన్ని సందర్శించిన చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్**

**జననినాదం,చెన్నూర్10:** ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యాన్ని తెలంగాణ రాష్ట్ర చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్, విజిలెన్స్ పిసిసిఎఫ్ ఏలూ సింగ్ మెరూ సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సోమ వారం సమీక్ష నిర్వహించారు. చెన్నూర్ అటవీ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి 63 వెంట చింతపల్లి బీట్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న పారిపల్లి చింత ఫారెస్ట్ చెక్‌పోస్ట్, కిష్టంపేట వై జంక్షన్ చెక్‌పోస్టుల నిర్వహణ, వాటి ప్రాముఖ్యత, సంరక్షణ చర్యల గురించి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రదేశాల్లో వన్యప్రాణుల సంరక్షణ, అక్రమ వేటను అరికట్టడం, చెక్‌పోస్టుల ద్వారా అటవీ పరిరక్షణను మరింత మెరుగుపరచడం అనే ప్రధాన లక్ష్యాలపై చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఏలూ సింగ్ మెరూ అధికారులకు సూచనలు చేశారు. అడవుల్లో అక్రమంగా ప్రవేశించే వ్యక్తులను అరికట్టేందుకు చెక్‌పోస్టుల నిర్వహణ ఎంతవరకు ప్రభావంతంగా ఉందనే విషయాన్ని సమీక్షించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటక ప్రాంతంగా మార్చే దిశగా అడుగులు వేస్తామని ఆయన వెల్లడించారు. చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలు, పెట్రోలింగ్ వాహనాలు, మానవ వనరులను పెంచడం ద్వారా రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.



ముఖ్యంగా రాత్రి వేళల్లో అక్రమ వేటగాళ్ల కదలికలను గుర్తించేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, మంచిర్యాల డీఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్, చెన్నూర్ అటవీ అధికారి కె సర్వేశ్వర్, చెన్నూర్, నీల్వాయి, కోటపల్లి రేంజ్ అధికారు లు కె శివకుమార్, జి అప్పలకొండ, సదానందం, డిఆర్ఓ లు ప్రభాకర్, లావణ్య అటవీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జననినాదం

## 12న గోండి ధర్మగురు శ్రీశ్రీ హీరాసుక జయంతి ఉత్సవం



జననినాదం,ఆసిఫాబాద్10: ఈ నెల 12న నిర్వహించే గోండి ధర్మగురు శ్రీశ్రీ హీరాసుక జయంతి ఉత్సవాన్ని విజయ వంతం చేయాలని ఆదివాసీ పర్ధన్ సంఘం ఉత్సవ నిర్వాణ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులుగా కుడిమెత అంబారావ్, కుర్సెంగ కృష్ణ, గేడం మారుతి, కుర్సెంగ లాలు, కొడప నవీన్, అడ మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గోండి ధర్మగురు శ్రీశ్రీ హీరాసుక కు సాంప్రదాయబద్ధంగా జెండా పూజా కార్యక్రమం నిర్వహించనున్నామని, అనంతరం పర్ధాన్ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ నిర్వహణ, సంఘం అంతర్గత సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. కావున జిల్లా, పరిసర ప్రాంతాల ఆదివాసి పర్ధాన్ సంఘం పెద్దలు, గ్రామపటేళ్ళు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, మహిళ సోదరీమణులు, యూత్ సభ్యులు వివిధ మండలాల నుండి సకాలంలో హాజరై తగిన సలహాలు, సూచనలు చేసి, కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి సహకరించగలరని వారు కోరారు. ఈ సమావేశంలోఆసిఫాబాద్ గ్రామ పటేల్ కుర్సెంగ శంకర్, పెందోర్ సుధాకర్, మడావి తిరుపతి, సిడం శంకర్, రాయిసిడం లక్ష్మణ్, కుడుమెత అంబారావు, కుర్సెంగ కృష్ణ, గేడం మారుతి,కుర్సెంగా లాలు,కుర్సెంగా రాంచందర్, ఆత్రం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు

### ఎమ్మెల్సీఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ

### టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్




హైదరాబాద్,ఫిబ్రవరి10: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాంహౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఆలయ అర్చకులపై దాడి చేయడం దారుణం



హైదరాబాద్,ఫిబ్రవరి10:ఆలయ అర్చకులపై దాడులుచేయడం మంచి పద్ధతి కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కెటీఆర్అన్నారు. సోమవారంఉదయంఅర్చకుడురంగరాజన్‌ను కేటీఆర్కలిసిపరామర్శించారు. అనంతరం మాజీమంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగాచిలుకూరు బాలాజీఆలయంలో రంగరాజన్ కుటుంబంసేవ చేస్తోందన్నారు.రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నామని.. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా మారాయన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు ఏ ముసుగులో ఉన్నా.. ఏ జెండా పట్టుకున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చూసుకోవాలన్నారు. అవసరమైతే చిలుకూరి బాలాజీ టెంపుల్ వద్ద భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. రంగరాజన్‌ను అవమానించడం అంటే దేవుని అవమానించడమే అని అన్నారు. రంగరాజన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. మరోవైపు రంగరాజన్‌పై దాడి ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంగరాజన్‌పై దాడి ఘటనలో 17 మంది ఆచూకీని గుర్తించారు పోలీసులు. మొత్తం దాడి చేసిన వ్యక్తులు 22 మంది కాగా.. వారిలో 17 మందిని పోలీసులు కనుగొన్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదిమందిని గుర్తించారు. ఈ ఘటనలో వీర రాఘవ రెడ్డిని ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అలాగే వీర రాఘవరెడ్డి అనుచరులు ఐదు మందిని సోమవారం మొయినాబాద్ పోలీసులు.. అరెస్ట్ చేశారు. అలాగే పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం



మంగపేట: మండలంలోని తిమ్మంపేట నేతకాని వాడ (ఎస్సీ కాలనీ)కి చెందిన గాందెర్ల సమ్మయ్య, సమ్మక్క దంపతులకు చెందిన పక్కా ఇల్లు అగ్నిప్రమాదంలో కాలి బూడిద అయింది. దీంతో బాధితులకు 2 లక్షల ఆస్తి నష్టం జరిగిందని వాపోయారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజు వారీ కూలీ పనుల్లో భాగంగా ఉదయం 9 గంటలకు గ్రామంలోని ఓ రైతుకు చెందిన వరి పంటలో కలుపు తీసే కూలీకి వెళ్లామని తెలిపారు. ఈ క్రమంలో 12 గంటల ప్రాంతంలో తమ ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కాలిపోతున్నట్లు బంధువులు సమాచారం ఇవ్వడంతో పని దగ్గర నుండి ఇంటికి వచ్చే వరకు ఇల్లు పూర్తిగా దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలవలేదని ఎలా జరిగిందో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇల్లు కాలిపోవడంతో తమ కుటుంబం కట్టుబట్టలతో మిగిలిందని, మహిళా సంఘం లోను కోసం కట్టాల్సిన 20 వేల డబ్బులు, దుస్తులు, బియ్యం, బీరువా, వంట సామాగ్రి పూర్తిగా కాలిపోయి 2 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నేతకాని యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## బ్రిడ్జి నిర్మించిన బీవర్స్..

### ప్రభుత్వానికి 10 కోట్లు ఆదా



న్యూఢిల్లీ: మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణంలో ఆలస్యం జరిగితే, వాటి వ్యయ భారం పెరుగుతూ ఉంటుంది. కానీ చెక్ రిపబ్లిక్, బ్రిడీ రీజియన్‌లో ఓ ఆనకట్ట నిర్మాణంలో ఏడేళ్ల ఆలస్యమైనప్పటికీ, రూ.10 కోట్లు ఆదా అయింది. బీవర్స్ అనే ఎలుకల వంటి ఉభయచర జీవులు ఆనకట్ట నిర్మాణంలో సాయపడటవే దీనికి కారణమని అధికారులు చెప్పారు. ప్రాజెక్టు డాక్యుమెంటేషన్ వంటివేవీ లేకుండానే అవి తమ కోసం పని చేశాయన్నారు. ఈ ప్రాజెక్టు సుదీర్ఘ కాలం చెక్కుచెదరదని తెలిపారు. ఈ ఎలుకలు పుల్లలు, మట్టి, రాళ్లతో ఈ ఆనకట్టను నిర్మించాయి. ఇది వాటికి సహజంగానే ఉండే లక్షణం.

## ఆశ్రమ పాఠశాల సముదాయ సమావేశం

### ఉపాధ్యాయులకు సూచనలు



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: కుమురం భీమ్ ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి ఎమ్ ఆర్ సి ఏసి ఎం ఓ పూర్కా ఉద్ధవ్, జిల్లా క్రీడల అధికారి బి. మీనారెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కూడ్మే త. జంగు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు:ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం టీచింగ్ డైరీ నిర్వహణ మధ్యాహ్న భోజనం మెనూ చార్ట్ ప్రదర్శన సమయసారిణి, విద్యా క్యాలెండర్ పాటించడం పిల్లలను బడిలో చేర్పించేందుకు గ్రామస్తులను కలుసుకోవడం ప్రతి మూడో శనివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం పాఠశాల వాతావరణాన్ని ఆహ్లాదకరంగా ఉంచడం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, యూనిఫాం అందించేందుకు చర్యలుజిపిఆర్ఎస్ కెమెరాతో ప్రతిరోజూ ఫోటో తీసి వాట్సాప్ గ్రూపులో షేర్ చేయడం సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ రీసోర్స్ పర్సన్ రాథోడ్ రవీందర్, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుమ్మి పుల్లయ్య వర్ధంతి



వేములవాడ (ఫిబ్రవరి 10): గుమ్మి పుల్లయ్య 4వ వర్ధతి సందర్భంగా,వేములవాడ 2వ బైపాస్ రోడ్,ధోభీగాట్ల వద్ద గల గుమ్మి పుల్లయ్య స్మారకతో స్తూపం వద్ద వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జి కదారి రాములు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కామ్రేడ్ గుమ్మి పుల్లయ్య బ్రాహ్మణ కులంలో పుట్టి పేదల కోసం,రైతుల కోసం,బడుగు-బలహీన వర్గాలకోసం,అగ్రవర్ణ పేదల కోసం ఎన్నో పోరాటాలు చేసారని,కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డితో సైతం కలిసి పనిచేశారని,గుమ్మి పుల్లయ్య స్వాతంత్ర సమరయోధుడు,సాయుధ పోరాట వీరులని,తొలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా అనేక పోరాటాలు చేశారని,ఇలాంటి మహత్తరమైన వ్యక్తి వర్ధ%శీ%తిని జరుపుకోవడం గర్వకారణం అని,దున్నేవానికే భూమి ఉండాలని బలంగా నమ్మిన వ్యక్తి గుమ్మి పుల్లయ్య అని అన్నారు.ఈ కార్యక్రమం లో సీపీఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి,గుమ్మి పుల్లయ్య కుమారులు మధు,మహేష్,సీపీఐ నాయకులు ఎల్ల దేవరాజు,కోరేపు క్రాంతి,విక్రమ్,గాజుల దుర్గయ్య,పెంట శ్రీను,కనకయ్య,మల్లేశం తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్



గోదావరిఖని:సైబర్ నేరాల కట్టడిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ( టీఎస్‌సీఎస్‌బీ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి పేర్కొన్నారు. మంగళవారం నాడు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బంది కి పోలీసుస్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తును తీసుకోవాల్సిన చర్యలు పై క్రోసిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తూ సిపి దిశా నిర్దేశం చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు. "సైబర్ వారియర్" అందుబాటులోకి వస్తారు. సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో నేరాన్ని నివేదించడం, అనుమానిత ఐడెంటిఫైయర్‌లను విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహనా కల్పించడం జరిగిందని పోలీస్ స్టేషన్, టీఎస్‌సీఎస్‌బీ మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని సీపీ గారు తెలిపారు. శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అన్నారు.సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ ను అందజేశారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, ఎన్సీఆర్పీ పోర్టల్లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన

### సైబర్ వారియర్ తో.... సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి

పద్ధతిపై సైబర్ వారియర్స్ కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీపీ గారు సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్ మరియు సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## కొండూరు వారి కుటుంబీకులచే ధ్వజరోహణం అగ్ని ప్రతిష్ట...

జమ్మికుంట ఫిబ్రవరి 10 : విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో తేదీ 10. సోమవారం రోజున 86 వ వార్షికోత్సవంలో భాగంగా ఆలయ ట్రస్టీలైన కొండూరు సభ్యులు అమర్నాథ్ దంపతులచే ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ, ద్వజారోహణము మరియు అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు కొండూరు కుటుంబం సభ్యులచే జమ్మికుంట బొమ్మలగుడి లో ఘనంగా ప్రారంభం చేయించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కు చెందిన వర్తకులు వైశ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

**ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్**

**త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది**





ప్రయాగరాజ్,ఫిబ్రవరి10: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం



అమరావతి,ఫిబ్రవరి10: శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. సచివాలయంలో సీఎంను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, ప్రధాన అర్చకులు అందించారు. ఈనెల 21వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో జరిగే బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు సీఎం చంద్రబాబుకు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు.

# పరీక్షలే సర్వస్వం కాదు..మనం రోబోలం కూడా కాదు

**పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి**

**బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి**

**తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు**

**పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10: తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

## బీరప్ప ఆలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ (ఫిబ్రవరి 10): వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు,కొడుముంజ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిగుర్ల పర్శరాములు,ఉపాధ్యక్షుడు వట్టేల బక్కయ్య,కుల సంఘం పెద్ద మనుషులు గుంటి పర్షయ్య,సెక్రెటరీ రాజం ఎల్లయ్య,మాజీ సర్పంచ్ కదిరే రాజు,కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్రంరాజు,మార్కెట్‌కమిటీ డైరెక్టర్‌లుకత్తి కనకయ్య, గుర్రం విద్యాసాగర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు,శ్రీ కృష్ణ కురుమ యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేగంగా పడిపోతున్న భూగర్భ జలాలు..

**యాసంగి పంటలకు తప్పని సాగు నీటి కష్టాలు**

**నిర్మల్ జిల్లాలో నెల రోజుల్లో మీటరున్నర లోతుకు**

**ఎండలు ముదిరితే బోర్లు వట్టిపోయే అవకాశం**



నిర్మల్, ఫిబ్రవరి 10: ఎండాకాలం రాకముందే భూగర్భంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. భూ గర్భ జలాలు క్రమంగా పాతాళం వైపు పయనిస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలోనే మీటరుకుపైగా లోతుకు నీటిమట్టాలు పడిపోయా యి. ఇదీ ఇలాగే కొనసాగితే వచ్చే రెండు, మూడు నెలల్లో బోరుబావులు ఎత్తిపోయి యాసంగిలో వేసిన పంటలకు చివరి దశలో నీరందే అవకాశం లేకుండాపోతుంది. గత జనవరి నెల మొదటి వారంలో జిల్లావ్యాప్తంగా సగటున 6.80 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండగా, ప్రస్తుతం 8.20 మీటర్లకు పడిపోయాయి. అంటే కేవలం నెల రోజుల్లోనే దాదాపు 1.5 మీటర్ల లోతుకు నీటి మట్టాలు పడిపోవడం అన్నదాతకు ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పుడే పరిస్థితి ఇలావుంటే వచ్చే వేసవిలో భూగర్భ నీటి మట్టాలు గణనీయంగా పడిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిరుడు జనవరిలో ఇప్పటి కంటే కా స్త మెరుగ్గా 7.87 మీటర్ల జిల్లా సగటు నీటిమట్టాలు ఉండేవి. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా దాదాపు 45 వేల వరకు బోరుబావులు ఉన్న ట్టు అధికారులు చెప్తున్నారు. ఈ బోరుబావుల కింద అత్యధికంగా వరి సాగు చేస్తున్నారు. దీం తో నీటి వినియోగం బాగా పెరగడంతో భూ గర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయి. ఈ సారి వానకాలంలో 12 శాతం అధికంగా వర్షపాతం నమోదైనప్పటికీ, యాసంగి సాగు వి స్తీర్ణం పెరగడంతో బోరుబావుల ద్వారా నీటి వినియోగం పెరిగింది. సాగు నీటి కోసం రైతు లు ఎక్కువగా భూగర్భ జలాలపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యత తగ్గితే.. రైతులు మరో కొత్త బోరుకు ప్రయత్నం చేయవద్దని అధికా రులు సూచిస్తున్నారు. తాగునీటి అవసరాలకు మాత్రమే కొత్త బోర్లు వేయాలని భూగర్భ జలశాఖ అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. భూమిలో నీటి లభ్యతనే లేనప్పుడు కొత్త బోర్లు వేసి ఆర్థికం గా నష్టపోయే బదులు అందుబాటులో ఉన్న నీటితో సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలని సూ చిస్తున్నారు. ఇకపై ప్రతినెలా మీటరు నుంచి మీటరున్నర వరకుభూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశంఉండటంతో వచ్చే ఏప్రిల్, మే నెలలో రైతులకు సాగునీటి కష్టాలు తప్పేలా లేవు. సరిగ్గా పంట చేతికొచ్చే సమయంలో నీరందకపోతే పంట లు ఎండిపోయి దిగుబడులపై ప్రభావం చూపే అవకాశం ఉన్నది. యాసంగిలో 3 లక్షల ఎకరాల్లో పంటలు..: ఈ యాసంగిలో అన్ని రకాలు కలుపుకొని 3 లక్షల ఎకరాల్లో పంటలు వేయనున్నారు. ఇందులో 1.10 లక్షల ఎకరాల్లో వరి, 1.02 లక్షల ఎకరాల్లో మక్క, 35 వేల ఎకరాల్లో జొన్న, 55 వేల ఎకరాల్లో శనగ పంటలు సాగవుతాయని అంచనా వేశారు. చాలాచోట్ల మక్క, జొన్న, శనగ పంటలను నెల రోజుల క్రితమే వేయడంతో ప్రస్తుతం అవి ఏపుగా పెరిగాయి. ఒక్క వరి మాత్రం ఇప్పుడిప్పుడే నాట్ల దశలో ఉన్నది.


Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.